సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 155 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | సోమవారం 24-08-2026

## శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



- కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు.
- ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు.

కేరళంలోని శబరిమలలో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం వెళ్లే తెలుగు స్వాములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆ భక్తుల సమస్యల పరిష్కారానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. శబరిమలలో అయ్యప్ప స్వాములు మిగతా 2లో

## ప్రపంచ జలక్రీడల
# గమ్యస్థానంగా విశాఖ

**టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి.. సీఎం చంద్రబాబు నివాళి..**

- రాష్ట్రంలో వరల్డ్ స్పోర్ట్స్ ఈవెంట్లు నిర్వహిస్తాం.. భిన్న నేపథ్య దేశాలైనా క్రీడలతో ఐక్యంగా ఉండాలి
- విశాఖలో స్పోర్ట్స్ టూరిజానికి అపార అవకాశాలు.. అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లకు మెండుగా ఉపాధి
- ఏపీలో సమగ్ర క్రీడా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం.. బ్రిక్స్ సదస్సులో సీఎం చంద్రబాబు
- విశాఖలో ప్రారంభమైన 2 రోజుల సదస్సు.. భారత బృందానికి కేంద్ర మంత్రి మాండవీయ నేతృత్వం
- ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు.
- ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో బ్రిటిష్ వారిని ఎదురించి నిలబడ్డారని కొనియాడారు.




ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతదేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మిగతా 2లో


## 629 ఏఈ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం



- ఏఈ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి గొట్టిపాటి
- దళారుల మాటలు నమ్మవద్దని నిరుద్యోగులకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా 629 ఏఈ పోస్టుల భర్తీకి ఏర్పాట్లు పూర్తి
- లక్షకు పైగా దరఖాస్తులు.. పారదర్శకంగా నియామకాలు చేపడతామన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఉద్యోగాల భర్తీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసేందుకు మిగతా 2లో


## అమెరికాతో యుద్ధంలో ఉన్నాం: కెనడా ప్రధాని సంచలనం



- కెనడా వస్తువులపై 50 శాతం సుంకాలు విధించిన అమెరికా
- ఇది మా సార్వభౌమాధికారంపై దాడి అని కార్నీ వ్యాఖ్య
- అమెరికాపై ప్రతీకార సుంకాలకు సిద్ధమైన కెనడా

అగ్రరాజ్యం అమెరికాతో తాము యుద్ధంలో ఉన్నామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం మేర సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## హర్మూజ్ జలసంధి మాదే... మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్



- హర్మూజ్ జలసంధిని అమెరికా కొత్త భూభాగంగా అభివర్ణించిన ట్రంప్
- మ్యాప్ సహా సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను భ్రమలుగా కొట్టిపారేసిన ఇరాన్

అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా మిగతా 2లో

## అమెరికాకు సహకరిస్తే శత్రువులుగానే చూస్తాం



- అమెరికా ఆర్థిక యుద్ధంలో పాలుపంచుకోవద్దన్న ఇరాన్
- అమెరికా దిగ్బంధనంలో చేరొద్దని పొరుగు దేశాలకు హెచ్చరిక
- అలా చేస్తే హర్మూజ్ జలసంధిని మూసేస్తామన్న ఇరాన్
- అమెరికా చర్యలు విఫలమవుతాయని జోస్యం

తమపై అమెరికా సాగిస్తున్న ఆర్థిక యుద్ధంలో ఏ దేశమైనా పాలుపంచుకుంటే, ఆ దేశాన్ని కూడా తమ శత్రువుగానే పరిగణిస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. మిగతా 2లో

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి



- '22ఏ'పై రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్
- ధరణికన్నా భూభారతితోనే ఎక్కువ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- భూదందా బాధితులకు ఉచిత న్యాయ సాయం అందిస్తామని వెల్లడి

భూభారతి పేరిట లక్షలాది ఎకరాల ప్రైవేటు భూములను 22ఏ నిషేధిత జాబితాలోకి చేర్చి దందా చేస్తున్న వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత రెండు, మూడేళ్లలో 22ఏలో చేర్చిన, తొలగించిన భూములపై విచారణ జరగాలన్నారు. బాధితులకు మండలస్థాయి నుంచి మిగతా 2లో

## హైదరాబాద్‌కు వచ్చాక
# అన్నీ మాట్లాడతా

**లండన్ పర్యటన సక్సెస్..**

- ఆ కారణంతోనే యూఎస్ పర్యటనకు.. కేంద్రం అనుమతి నిరాకరించింది: సీఎం రేవంత్ రెడ్డి
- రాజకీయ కారణాలతోనే.. అమెరికా పర్యటన రద్దుపై రేవంత్ స్పందన
- రాజకీయ కారణాలతో కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణకు సంబంధించిన అన్ని అంశాలపై మాట్లాడతానని తెలిపారు.
- ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ విషయాలపై ఆదివారం క్లుప్తంగా మాట్లాడారు.
- కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తనకు మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు.
- సీఎం మునుపటి షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి అమెరికా బోస్టన్ వెళ్లాల్సి ఉంది. అయితే కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంతో రేవంత్ ఈ రోజు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.



లండన్: రాజకీయ కారణాలతో కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణకు సంబంధించిన అన్ని అంశాలపై మాట్లాడతానని తెలిపారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ విషయాలపై ఈ రోజు (ఆదివారం) క్లుప్తంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తనకు మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. లండన్‌లో తన సమావేశాలు, కార్యక్రమాలు పూర్తయ్యాయని గత మూడు రోజులుగా తనకు లభించిన అపూర్వమైన మద్దతుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో

## మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం కొత్త శకంలోకి



- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.
- చరిత్రాత్మక చంద్రయాన్-3 చంద్రునిపై ల్యాండింగ్, ఆదిత్య-ఎల్1 సూర్య అన్వేషణ, అలాగే అంతరిక్షంలో భారతదేశ భవిష్యత్తుకు కొత్త అవకాశాలను తెరుస్తున్న అద్భుతమైన స్పాడెక్స్ డాకింగ్ ప్రదర్శనల వరకు, ఇస్రో, మన శాస్త్రవేత్తల అసాధారణ విజయాలను మనం వేడుక చేసుకుంటామని వ్యాఖ్యానించారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలకు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రాత్మక చంద్రయాన్-3 చంద్రుని పై ల్యాండింగ్, ఆదిత్య-ఎల్1 సూర్య అన్వేషణ, అలాగే అంతరిక్షంలో భారతదేశ భవిష్యత్తుకు కొత్త అవకాశాలను తెరుస్తున్న అద్భుతమైన స్పాడెక్స్ డాకింగ్ ప్రదర్శనల వరకు, ఇస్రో, మన శాస్త్రవేత్తల అసాధారణ విజయాలను మనం వేడుక చేసుకుంటామని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మిగతా 2లో

## ఏపీలో బడుల గురించి
# కూటమి సర్కారుది అసత్య ప్రచారం

**కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు**

- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ
- తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి



ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు మిగతా 2లో

## యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోంది



- జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు
- అంతరిక్ష రంగంలో భారత్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయ కేంద్రంగా మారిందన్న పీఎం
- కొత్త టెక్నాలజీలను ఆవిష్కరిస్తున్న జెన్-జీ ఇంజనీర్లపై ప్రధాని ప్రశంసలు
- చంద్రయాన్-3 ల్యాండింగ్ గుర్తుగా ఆగస్టు 23న అంతరిక్ష దినోత్సవం

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

## దళారులపై ఉన్న ప్రేమ
# చేనేత కార్మికులపై ఏది?

**రేవంత్ రెడ్డి.. ఇదేనా మీరు చెప్పే అంతర్జాతీయ ప్రమాణాలు**

- రాహుల్‌జీ.. మౌనమేల?
- ఢిల్లీలో ఒక న్యాయం, ఇక్కడ మరో న్యాయమా?
- జీవో 97పై హరీశ్‌రావు ఆగ్రహం
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు.



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులకు అందజేసిన మిగతా 2లో

## అమెరికాతో యుద్ధంలో ఉన్నాం: కెనడా ప్రధాని సంచలనం

డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. అమెరికా తీసుకున్న ఈ చర్యను తమ దేశంపై జరిగిన ఆర్థిక దాడిగా ఆయన అభివర్ణించారు.ఇటీవల ఇరు దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలు చివరి నిమిషంలో విఫలమయ్యాయి. అమెరికా విధించిన షరతులు తమ దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా, కీలక పరిశ్రమలను బలహీనపరిచేలా ఉన్నాయని, అందుకే తాము వాటిని అంగీకరించలేదని మార్క్ కార్నీ స్పష్టం చేశారు. “మీపై దాడి జరిగినప్పుడు, మీరు యుద్ధంలో ఉన్నట్లే భావించాలి. మాపై దాడి జరిగింది. అందుకే మేం కూడా యుద్ధంలోనే ఉన్నాం” అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.ట్రంప్ నిర్ణయానికి ప్రతీకారంగా అమెరికా నుంచి దిగుమతి అయ్యే స్టీల్, గృహోపకరణాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై తాము కూడా సుంకాలు విధించనున్నట్లు ఆయన ప్రకటించారు. సుమారు 20 బిలియన్ డాలర్ల విలువైన కెనడా వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది..

## హర్మూజ్ జలసంధి మాదే... మ్యాప్‌ను పోస్ట్ చేసిన ట్రంప్

అభివర్ణిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా చూపిస్తున్న ఒక మ్యాప్‌ను ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఆదివారం మరోసారి పోస్ట్ చేశారు. ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. సౌత్ కరోలినాలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ “నేను హర్మూజ్ జలసంధిని ప్రస్తుతం అమెరికా భూభాగంగానే చూస్తున్నాను” అని స్పష్టం చేశారు. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా నావికాదళం దిగ్బంధనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జలమార్గం గుండా రాకపోకలను అమెరికాయే నియంత్రిస్తోందని, దీనిని అధికారికంగా అమెరికా భూభాగంగా ప్రకటించే ఆలోచనను కూడా ఆయన గతంలో ప్రస్తావించారు. ప్రపంచంలోని ఐదో వంతు సముద్ర చమురు రవాణా ఈ మార్గం గుండానే జరుగుతుంది.ట్రంప్ వాదనలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం ‘భ్రమలు’ మాత్రమేనని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కజెం ఘరిబబాది కొట్టిపారేశారు. అమెరికా తన హామీలను నెరవేర్చి, వైఖరి మార్చుకునేంత వరకు హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయీ వంటి ఇతర అధికారులు స్పష్టం చేశారు. తమపై అమెరికా కొత్తగా విధించబోయే ఆంక్షలను కూడా టెహ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించింది.

## అమెరికాకు సహకరిస్తే శత్రువులుగానే చూస్తాం

తమను ఒంటరిని చేసేందుకు అమెరికాతో కలిసే దేశాల ప్రయోజనాలపై దాడులు చేస్తామని, పొరుగు దేశాలు ఈ దిగ్బంధనంలో చేరితే హర్మూజ్ జలసంధి నుంచి ఒక్క చుక్క నూనె కూడా బయటకు వెళ్లకుండా అడ్డుకుంటామని స్పష్టం చేసింది.ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహ్సెన్ రెజాయీ శనివారం ఓ ప్రభుత్వ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. “అమెరికాకు సహకరించే దేశాలతో తొలుత చర్చలు జరుపుతాం. ఈ వివాదానికి దూరంగా ఉండాలని కోరతాం. వారు మా మాట వినకపోతే, వారి ప్రయోజనాలపై దాడులు చేయడం తప్ప మాకు మరో మార్గం ఉండదు” అని ఆయన హెచ్చరించారు. ఏళ్ల తరబడిగా అమెరికా ఆంక్షలను ఎలా ఎదుర్కోవాలో, చమురు అమ్మకాలను ఎలా కొనసాగించాలో తమకు బాగా తెలుసని రెజాయీ ధీమా వ్యక్తం చేశారు.ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌కు ఏ దేశమైనా ఆర్థికంగా జీవనాధారం కల్పిస్తే, వారిపై చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కఠినమైన ఆర్థిక చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దీనిని ‘ఎకనామిక్ వార్‌ఫేర్’గా, ‘ఎకనామిక్ డీ-డే’గా అభివర్ణిస్తూ ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ ప్రకటన నేపథ్యంలోనే ఇరాన్ నుంచి ఈ తీవ్ర స్పందన వచ్చింది.ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ కూడా స్పందించారు. ఇరాన్‌పై అమెరికా ప్రయోగిస్తున్న అన్ని చర్యల్లాగే ఈ ఆర్థిక ఆపరేషన్ కూడా విఫలమవడం ఖాయమని అన్నారు. “‘చరిత్రలోనే అత్యంత కఠినమైన ఆంక్షలు’, ‘గరిష్ఠ ఒత్తిడి’ వంటి గత ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

హైకోర్టు వరకు బీజేపీ లీగల్ సెల్ ద్వారా పూర్తిగా ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. భూభారతిని అడ్డుపెట్టుకొని 22ఏ నిషేధిత జాబితా పేరిట భూదోపిడీ, సెటిల్‌మెంట్ల దందా జరుగుతోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అక్రమాలు జరిగిన ధరణి కంటే ఇప్పుడు భూభారతి పేరుతో అంతకంటే తీవ్రమైన దోపిడీ జరుగుతోందని దుయ్యబట్టారు. పీనుగలు తినేవాడు పోయి ఏనుగులు తినేవాడు వచ్చినట్లుగా ప్రస్తుత పరిస్థితి తయారైందన్నారు. కేవలం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సుమారు 4 లక్షల ఎకరాల భూములను రాత్రికి రాత్రే అక్రమంగా 22ఏ నిషేధిత జాబితాలోకి చేర్చారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ, దేవాదాయ భూములు మాత్రమే ఉండాల్సిన 22ఏలోకి దశాబ్దాలుగా మున్సిపల్ అనుమతులు పొంది, పన్నులు కడుతూ నివాసముంటున్న ప్రైవేటు ఇళ్లు, స్థలాలను ఉద్దేశపూర్వకంగా చేర్చి సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆరోపించారు. ‘భూముల క్లియరెన్స్‌కు గతంలో 10 శాతం బీఆర్ఎస్ వాటా తీసుకుంటే ఇప్పుడు 50 శాతం వాటా తీసుకుంటున్నారు. ప్రభుత్వాన్ని ఆర్.ఆర్. రియల్ ఎస్టేట్ కంపెనీగా మార్చారు. వంద ఎకరాల భూమి క్లియరెన్స్ కావాలంటే 50 ఎకరాలు ఇవ్వాలని ప్రభుత్వ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు’అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో భూదందాలు, సెటిల్‌మెంట్లు రాజ్యమేలుతున్నాయని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద దేశవ్యాప్తంగా కేంద్రమే 70 శాతానికిపైగా సబ్సిడీ భరిస్తూ ధాన్యం కొనుగోలు, రవాణా చేసి డీలర్ల కమీషన్ భరిస్తూ పేదలకు ఐదేసి కేజీల చొప్పున ఉచిత బియ్యం అందిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ లోగోను ముద్రిస్తుంటే తెలంగాణలో మాత్రం ప్రధాని మోదీ పేరు, కేంద్ర ప్రభుత్వ లోగో లేకుండా కేవలం సీఎం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటోలే వేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం కొత్త శకంలోకి

పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వంలో, భారతదేశ అంతరిక్ష రంగం ఓ నూతన శకంలోకి ప్రవేశించిందని పేర్కొన్నారు.సంస్కరణలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెంపు, ×చీ-ూూజవ వంటి సంస్థలు మన జాతీయ అంతరిక్ష ఆశయాలకు దోహదపడేందుకు స్టార్టప్‌లు, పరిశ్రమలు, పరిశోధకులు, యువ ఆవిష్కర్తల కోసం ఒక బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తున్నాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్ర దిశగా గగన్‌యాన్ పయనిస్తోందని వెల్లడించారు. మన దీర్ఘకాలిక స్పేస్ విజన్ 2047లో భాగంగా భారతీయ అంతరిక్ష స్టేషన్ రూపుదిద్దుకుంటుండగా, రాబోయే ప్రయాణం మరింత స్ఫూర్తిదాయకంగా ఉందని వివరించారు. భారత్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్న ప్రతి శాస్త్రవేత్తకు, ఇంజినీర్‌కు, సాంకేతిక నిపుణుడికి, యువ మేధావులకు వందనాలు పవన్ కల్యాణ్ తెలిపారు.రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రముఖ ఆలయాలు, పుణ్య క్షేత్రాలకు రహదారులు అనుసంధానించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంకల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 100కుపైగా ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాలకు గ్రామీణ రహదారుల అనుసంధానం చేసేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా సుమారు రూ.120 కోట్ల అంచనా వ్యయంతో 205 కిలోమీటర్ల పొడవున ప్రధాన ఆలయ అనుసంధాన రహదారులను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించారు.దీంతో మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రముఖ దేవాలయాలకు భక్తులు సులభంగా చేరుకోగలుగుతారు. ఐఎస్ జగన్నాథపురం, అహోబిలం తదితర నరసింహ క్షేత్రాలతోపాటు వాడపల్లి కరకట్ట మార్గం, అర్ధగిరి, గంగమ్మ జాతర రోడ్లకు కొత్త కళ రానుంది. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రోడ్ల నిర్మాణానికి రూ.30 కోట్లు కేటాయించారు. అందులో 40 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది.

## శబరిమలలో తెలుగు స్వాముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

ఎదుర్కొన్న సమస్యలు.. మొత్తం హిందువులు ఎదుర్కొంటున్న సమస్య లాగా చూడాలని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో శబరిమల యాత్రకు వెళ్లే ఏపీలోని అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారం కోసం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భూమి మీద పుట్టడమే మనం చేసుకున్న అదృష్టం అని తెలిపారు.కేరళంలో భక్తులు పడుతున్న బాధలు తాను అనుభవించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కేరళంలో ఉన్నది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. మనం చెప్పేది వింటారు.. కానీ ఏమి చేయరని ఆ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన ఎండగట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం నగదు కేవలం హైందవ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని తాను కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేశారు.తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ.. వడ్డీ వసూల్ చేసే వాడు కాదన్నారు. హిందూవుల సమస్యల పోరాడడానికి రాముడు అయినా కావాలి.. పరశరాముడు అయినా కావాలని పేర్కొన్నారు. హిందూ దేవాలయాల వద్ద వ్యాపారాలు చేసే వాళ్లు.. హిందువులే ఉండాలని టీటీడీ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## 629 ఏఈ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం

ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల్లో 629 ఏఈ పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రి ఈ వివరాలను వెల్లడించారు.ఈ పోస్టుల కోసం లక్ష మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రలోభపెట్టే దళారుల మాటలను ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా డబ్బులు ఆశ చూపి మోసం చేయాలని ప్రయత్నిస్తే, బాధితులు నేరుగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు, ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నామని గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ నియామకాల ద్వారా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

# హైదరాబాద్‌కు వచ్చాక అన్నీ మాట్లాడతా

సీఎం మునుపటి షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి అమెరికా బోస్టన్ వెళ్లాల్సి ఉంది. అయితే కేంద్రం తన అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడంతో రేవంత్ ఈ రోజు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.తన అమెరికా పర్యటనకు అనుమతిని రాజకీయ కారణాలతోనే నిరాకరించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ అంశంపై లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఆదివారం స్పందించారు. యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై తాను హైదరాబాద్‌లో మాట్లాడతానని స్పష్టం చేశారు. ఈ పర్యటనకు అనుమతి లేకపోవడంతో.. బోస్టన్ వెళ్లకుండానే హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతున్నట్లు తెలిపారు.మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు చేరుకుంటానని సీఎం చెప్పారు. లండన్ పర్యటనలో అన్ని సమావేశాలు, కార్యక్రమాలు పూర్తి చేశానని వివరించారు. తన అమెరికా పర్యటనకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలతోపాటు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి గత బుధవారం అర్ధరాత్రి న్యూఢిల్లీ నుంచి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. లండన్ పర్యటన ముగించుకుని.. అనంతరం యూఎస్‌లో ఆయన పర్యటించాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించింది. ఆయన పర్యటనను ఎందుకు నిరాకరించామో కూడా వివరించింది. అయితే సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ యూఎస్ పర్యటనను కేంద్రం కావాలనే అడ్డుకుందంటూ ఆయన మండిపడ్డారు. ఇంకోవైపు సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అమెరికా విభాగం అసంతృప్తి వ్యక్తం చేసింది. గుజరాత్ సీఎంకు యుఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎంకు నిరాకరించడం.. ద్వంద్వ వైఖరికి నిదర్శమని ఆరోపించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు బయలుదేరారు. కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడం వల్లనే తన అమెరికా పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని, ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. యూకే, యూఎస్ పర్యటనలకు ప్రభుత్వం ముందుగానే అనుమతులు కోరినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కేవలం లండన్ పర్యటనకే క్లియరెన్స్ ఇచ్చి, అమెరికా పర్యటనకు ‘రాజకీయ కోణం’ చూపిస్తూ అనుమతి నిరాకరించిందని సీఎం తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గళమెత్తి సీఎం రేవంతు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఖర్గేకు రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన లండన్ పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసిందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడా రంగాలు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో తెలంగాణకు కీలకమైన భాగస్వామ్యాలు కుదిరాయని పేర్కొన్నారు. మరికొద్ది గంటల్లోనే తాను హైదరాబాద్‌కు చేరుకుంటానని, హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత కేంద్రం వైఖరి, పూర్తి అంశాలపై సవివరంగా మాట్లాడతానని సీఎం వెల్లడించారు.ప్రతిష్ఠాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీ విద్య.. ప్రపంచ ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజ్ స్వల్పకాలిక కోర్సులు.. మన రాజధాని హైదరాబ్ల?లో అందుబాటులోకి వచ్చే దిశగా అడుగులు ముందుకుపడ్డాయి. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, పరిశోధన, వ్యాపార ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించడం, కొత్త స్టార్టప్‌ల అభివృద్ధి వంటి అంశాల్లో.. తెలంగాణ ప్రభుత్వం, కే ంబ్రిడ్జి వర్సిటీ కలిసి పనిచేసేందుకు వీలుగా ఒక ప్రత్యేక సహకార వ్యవస్థ ఏర్పాటుకానుంది. సీఎం రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనలో భాగంగా శనివారం లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివ ర్సిటీని సందర్శించారు. తెలంగాణ రైజింగ్ అధికారిక ప్రతినిధి బృందంతో కలిసి వర్సిటీ ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట, ‘ఫ్రూగల్ ఏఐ’ కో-చైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు సానుకూలంగా స్పందించారు. కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# ప్రపంచ జలక్రీడల గమ్యస్థానంగా విశాఖ

స్వాతంత్ర్యోద్యమ సమయంలో బ్రిటిష్ వారిని ఎదురించి నిలబడ్డారని కొనియాడారు. ఆంధ్రకేసరిగా పేరు సంపాదించి తెలుగువారి సాహసం, పౌరుషానికి ప్రతీకగా నిలిచారని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ ఆయనను స్మరించుకున్నారు.‘నిరాడంబరత, నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ, నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి వారినైనా ఎదిరించే గుణం కీ.శే.టంగుటూరి ప్రకాశం పంతులు గారి నైజం. ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన ఆంధ్రకేసరి తెలుగువారి సాహసానికి, పౌరుషానికి ప్రతీక. ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఆ మహానుభావుని విశిష్ట వ్యక్తిత్వాన్ని, సాహస పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిద్దాం’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్సు గమ్యస్థానంగా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రపంచస్థాయి క్రీడా ఈవెంట్లు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగే బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా శాఖల మంత్రుల సదస్సు శనివారం రాడిసన్ బ్లూ హోటల్‌లో ప్రారంభమైంది. మన దేశ బృందానికి కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే నాయకత్వం వహించారు. అభివృద్ధిలో యువత సహకారం, భాగస్వామ్యం మరింత బలోపేతం చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భాష, సంస్కృతి, భౌగోళికంగా భిన్నమైనా, క్రీడలతో బ్రిక్స్ దేశాలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. విశాఖ కేంద్రంగా బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. వాటర్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ టూరిజానికి విశాఖలో ఉన్న అపార అవకాశాలను వివరించారు. ఇక్కడ అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఏపీలో స్టేట్ అకాడమీలు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లతో సమగ్ర క్రీడా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కేంద్రంగా పూర్తి ఎకో సిస్టమ్ వస్తుందన్నారు.

అనుభవాలకు సదవకాశం: మాండవీయ

కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్యం 2047 నాటికి లక్ష మంది యువ నాయకులను అభివృద్ధి చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని, ఆ స్ఫూర్తితో ‘మై భారత్’ పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశామని చెప్పారు. అందులో 2.5 కోట్ల యువత పేర్లు నమోదు చేసుకొని చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. బ్రిక్స్ సమావేశం వల్ల అనుభవాలు పంచుకోవడానికి అవకాశం దక్కిందన్నారు. సభ్య దేశాల ప్రతినిధులు ‘తల్లి పేరుతో ఒక మొక్క’ నినాదంతో విశాఖలోని తొట్లకొండపై ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క నాటారు.

గాలా డిన్నర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రిక్స్ సదస్సులో భాగంగా శనివారం రాత్రి నోవోటెల్ హోటల్‌లో గాలా డిన్నర్ కార్యక్రమం నిర్వహించారు. ‘ఒకే సంస్కృతి-అనేక విశ్వాసాలు-ఒకే మానవత్వం’ అనే సందేశంతో ప్రదర్శించిన కళారూపాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యంతో కార్యక్రమం మొదలైంది. ‘ఆంధ్ర వైభవం, జనజీవన సంకల్పం-విశాఖపట్నం’ పేరుతో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి ప్రత్యేకతను చాటిచెప్పారు. అలాగే గుజరాతీ, కేరళ, మణిపురి, అస్సాం రాష్ట్రాల సాంస్కృతిక వైభవం తెలియజేసేలా ప్రదర్శనలు ఇచ్చారు. చివరగా జాతి సమైక్యత, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని రాష్ట్రాల కళాకారులు కలిసి చేసిన నృత్యం కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచింది. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు.జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన ‘స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర’ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు ప్రాధాన్యం ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టడం దుర్మార్గం. గొడ్డలి పార్టీ అధినేత పీఏ వందల కోట్లు సంపాదించారు, దాని గురించి ఎవరూ మాట్లాడరేం?” అని నిలదీశారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు.గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. “ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలు, నేరాలు, ఘోరాలనే నమ్ముకుంది. వారి హయాంలో సరఫరా చేసిన నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి, తమకు నచ్చని వారి భూములను 22ఏ జాబితాలో పెట్టారు.

# ఏపీలో బడుల గురించి కూటమి సర్కారుది అసత్య ప్రచారం

చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు.టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు.తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. ‘మనబడి నాడు-నేడు’ కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ కు చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా..? అని ప్రశ్నించారు. కానీ యూడైస్ గణాంకాల ప్రకారం.. 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450 కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు.ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222 కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు.

# దళారులపై ఉన్న ప్రేమ చేనేత కార్మికులపై ఏది?

స్కూల్ యూనిఫారాలు అప్పుడే చినిగిపోవడం, మరి కొన్ని చోట్ల సరైన కొలతలు లేకుండా అందజేయడం పట్ల హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. మాట్లాడితే ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అనే మీరు.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారా? ఇదేనా మీరు చెప్పే అంతర్జా తీయ ప్రమాణాలు రేవంత్ రెడ్డి? అని నిలదీశారు.రాష్ట్రంలో ఒకచోట యూనిఫారాలు అందలేదు.. అందినచోట కొలతలు సరిగ్గా లేవు. కుట్లు ఊడిపోతున్నాయి.. ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయి. రెండు జతలు ఇవ్వాల్సి ఉండగా, చాలా చోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అందలేదని హరీశ్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ.. తెలంగాణ చేనేత కార్మికులపై లేదని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి.. కమీషన్ల కోసం బడా కార్పొరేట్ల నుంచి నాసిరకం యూనిఫారాలు తెప్పించి విద్యార్థులకు, చేనేత కార్మికులకు అన్యాయం చేశారని విమర్శింశారు.“మఫత్‌లాల్ ముద్దు.. చేనేత వద్దు” అన్నదే ప్రభుత్వ వైఖరిగా మారిందా? అని హరీశ్ రావు నిలదీశారు. ఒకవైపు చేనేత కార్మికుల ఉపాధికి గండి.. మరోవైపు విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు.. దీంతో విద్యార్థులకు కష్టం.. చేనేత కార్మికులకు ఉపాధి నష్టం అన్నారు. నాసిరకం యూనిఫామ్?లపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారుఢిల్లీలో విద్యార్థులకు అన్యాయం జరిగితే వెళ్లి పరామర్శించిన రాహుల్ గాంధీ.. తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థులపై అమానుషంగా వ్యవహరిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని, రాహుల్‌గాంధీకి ఢిల్లీలో ఒక న్యాయం.. తెలంగాణలో ఇంకో న్యాయం ఉంటుందా? అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97పై హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నొక్కుతుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పి జీవో 97 ఎందుకు రద్దు చేయించడం లేదని ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లాలో ఒక సీఐ పాలిటెక్నిక్ విద్యార్థిపై దారుణంగా వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. తాను ఆర్థిక మంత్రిగా పనిచేసిన సమయంలో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఒకేసారి 400 మంది కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరణ చేయగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ వ్యవస్థను కూలదోసేందుకు చూస్తున్నట్టు ఆరోపించారు. సమస్యలపై మంత్రిని విద్యార్థులు కలిసి విజ్ఞప్తి చేస్తే.. మంత్రి స్థానంలో ఉండి తప్పును సరిదిద్దుతామని చెప్పాల్సింది పోయి.. హామీ ఇవ్వలేనంటూ మాట్లాడడం ఆయన బాధ్యతారాహిత్య వైఖరికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు అధైర్య పడొద్దని పాలిటెక్నిక్ విద్యార్థుల న్యాయ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, జీవో 97 రద్దయ్యేంత వరకు మీ వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. రాష్ట్రంలోని దాదాపు 6 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో తనను కలిసిన సర్వేయర్ల ప్రతినిధి బృందంతో ఆయన మాట్లాడారు. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సర్వేయర్ల పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించిన తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యువత కొత్త టెక్నాలజీలను నిర్మిస్తోంది

అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతోందని, పెట్టుబడిదారులకు ఒక ‘అయస్కాంతం’లా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా జెన్-జీ యువత సరికొత్త టెక్నాలజీలను నిర్మిస్తోం దని ప్రశంసించారు.ఆదివారం ప్రధాని మోదీ తన ప్రసంగాలతో కూడిన ఒక వీడియోను పంచుకున్నారు. “అయోధ్యలో నేను చెప్పినట్లుగా ఇది ఒక కొత్త మార్పునకు నాంది. ఈ కొత్త శకంలో, ప్రపంచ క్రమంలో భారత్ తన అంతరిక్ష ఉనికిని స్థిరంగా విస్తరిస్తోంది. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న మన సంకల్పంలో అంతరిక్ష రంగం కీలక పాత్ర పోషిస్తుంది” అని మోదీ పేర్కొన్నారు.దేశ యువతను కొనియాడుతూ “ఈ రోజు మన జెన్-జీ ఇంజనీర్లు, డిజైనర్లు, కోడర్లు, శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను ఆవిష్కరిస్తున్నారు. ప్రొపల్షన్ సిస్టమ్స్ నుంచి శాటిలైట్ ప్లాట్‌ఫారమ్‌ల వరకు, మన యువత గతంలో ఊహించని రంగాలలో పనిచేస్తోంది” అని అన్నారు.దేశీ డిజిటల్ మాధ్యమాలకు ఊపునిచ్చేలా 23 సూత్రాల కార్యక్రమాన్ని(రోడ్ మ్యాప్) ప్రధాని మోదీ సిద్ధం చేశారు. 2036లో భారత్‌లో జరిగే ఒలింపిక్స్ లక్ష్యంగా రాబోయే పదేళ్ల కాలానికి కార్య ప్రణాళికను ఆమోదించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనలో యువత, పాఠశాలలు, వ్యవస్థలు.. చివరకు సీనియర్ సిటిజన్లను కూడా భాగం చేస్తూ, దానిని ఓ జన బాహుళ్య కార్యక్రమంగా మార్చాలని ప్రధాని ఆశిస్తున్నారు. దీనికి కొనసాగింపుగా 23 సూత్రాల కార్యక్రమంపై కార్యదర్శులకు క్యాబినెట్ కార్యదర్శి లేఖ రాశారు.

ఆటలకు అగ్ర తాంబూలం: క్రీడలకు దేశంలో పెరిగిన ఆదరణను ప్రభుత్వం గుర్తించింది. విద్యార్థులను స్కూలు, కాలేజీ స్థాయిలో; యువజనులను పట్టణాలు, గ్రామాల స్థాయిలో సమీకరించి, ఆటలు ఆడించి వారిలోని విశేష ప్రతిభను బయటకు తీసుకురావాలని నిర్ణయించింది. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా దేశ యువతను కదిలించాలని సంకల్పించింది.

డిజిటల్‌కు ఊతం: దేశీ డిజిటల్ విధానాలను ప్రోత్సహించాలని మంత్రిత్వ శాఖలు, విభాగాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. దీనికోసం జోహో, స్నామ్, అరట్టయి తదితర డాక్యుమెంట్ సంబంధిత ప్లాట్‌ఫామ్‌ల ద్వారా మన ఏఐ, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లు తమ డేటా సెక్యూరిటీని మెరుగుపరుచుకోవాలని సూచించింది.

గోడలు లేని పాలన : కార్యదర్శులతో జరిపిన సమావేశంలో ప్రధాని మోదీ, వారికి రాసిన లేఖలో క్యాబినెట్ కార్యదర్శి ఒకే విషయం నొక్కి చెప్పారు. పనిచేస్తున్న విభాగాల ప్రయోజనాలను కాదు.. ప్రజల ప్రయోజనాలను ప్రధానంగా పట్టించుకోవాలంటూ ప్రభుత్వ యంత్రాంగ పరంగా సందేశం అందించారు. ఇంకా.. వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## పెట్రోలు పంపు డీలర్లకు కమీషన్ పెంపు ధరలు పెరిగే అవకాశముందా



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కమీషన్ పెంపుపై ఇటీవల ఎక్స్ లో పోస్ట్ చేసింది. పెండింగ్ లో ఉన్న వ్యాజ్యం పరిష్కారాన్ని అనుసరించి డీలర్ల మార్జిన్ ను సవరించినందుకు ఆనందంగా ఉందని తెలిపింది. కొత్త కమీషన్ మార్జిన్ 2024 అక్టోబర్ 30 నుంచి అమలులోకి వస్తుందని వెల్లడించింది. దీనివల్ల రిటైల్ విక్రయ ధరపై ఎలాంటి మార్పు ఉండదని తెలిపింది. కస్టమర్ సర్వీసు ప్రమాణాలను, రిటైల్ అవుట్ లెట్ సిబ్బంది సంక్షేమాన్ని పెంచడానికి దోహదపడుతుందని అభిప్రాయ పడింది. అలాగే బీపీపీఎల్, హెచ్ పీసీఎల్ కూడా తమ డీలర్ల కమీషన్ ను పెంచుతున్నట్టు తెలిపారు. సరకు రవాణాలో అంతరాష్ట్ర హేతుబద్ధీకరణ నేపథ్యంలో చమురు సంస్థలు కమీషన్ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నాయి. దీని వల్ల రిటైల్ విక్రయాల్లో వైవిధ్యం తగ్గుతుంది. మోడల్ నియామావళి అమల్లో ఉన్న భౌగోళిక ప్రాంతాలలో మినహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉత్పత్తి ధరలకు విక్రయించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. చమురు సంస్థల నిర్ణయాన్ని మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్వాగతించారు. మారుమూల ప్రాంతాల్లోని వినియోదారులకు ప్రయోజనం చేకూరేలా ఇంట్రా స్టేట్ సరుకు రవాణా హేతుబద్ధీకరణ చేయడాన్ని ప్రశంసించారు. ప్రభుత్వం రంగ సంస్థలు అంతర్రాష్ట్ర టారీఫ్ లను హేతుబద్ధీకరించడంతో కొన్ని ప్రాంతాలలో పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా ఒడిశాలో మల్కన్ గిరిలోని కూనన్ పల్లి, కలిమెల లో పెట్రోలు ధర రూ.4.69 నుంచి రూ 4.55 వరకూ, డీజిల్ ధర రూ.4.45 నుంచి రూ.4.32 వరకూ తగ్గనుంది. ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్, బైలాడియా, కాటే కల్యాణ్, బచేలి, దంతేవాడలో కూడా ధరలు తగ్గనున్నాయి. వీటితో పాటు అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మిజోరాం లలో కూడా తగ్గుదల ఉంటుంది. డీలర్ల కమీషన్ పెంపు వల్ల దేశంలోని ఇంధన అవుట్ లెట్లను ప్రతి రోజూ సందర్శించే సుమారు 7 కోట్ల మంది పౌరులకు మెరుగైన సేవలు అందనున్నాయి. డీలర్లకు కమీషన్ పెంచినా పెట్రోలు ధర పెరగకపోవడం వల్ల వారికి ప్రయోజనం కలుగుతుంది. దేశ వ్యాప్తంగా దాదాపు 83 వేల పెట్రోలు పంపులు నడుపుతున్న డీలర్లు, అలాగే వాటిలో పనిచేస్తున్న దాదాపు పది లక్షల మంది సిబ్బందికి మేలు జరుగుతుంది.

## రిటైర్మెంట్ తర్వాత కూడా ప్రతినెలా ఆదాయం కావాలా ఈ పెన్షన్ ప్లాన్‌తో ఎంతో ప్రయోజనం




పదవీ విరమణ సమయానికి మనల్ని ఆదుకునేందుకు అనేక సాధనాలు ఉన్నాయి. వాటిలో యూఎల్ఐపీ (యులిప్) పెన్షన్ ప్లాన్ అత్యంత ఉపయోగంగా ఉంటుంది. మీ పెట్టుబడిని జీవితం కాలం లెక్కించడంతో పాటు డబుల్ ఇంజిన్ ఫెక్సిబిలిటీ, మార్కెట్ లింక్డ్ గ్రోత్ ను పొందుతారు. మీ పదవీ విరమణ కార్పస్ ను పెంచడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. యూనిట్ లింక్డ్ ఇన్స్యూరెన్స్ ప్లాన్ లేదా యులిప్ అనేది ఒక రకమైన లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ. దీని ద్వారా బీమాతో పాటు పెట్టుబడికి ప్రయోజనం లభిస్తుంది. అంటే మీకు బీమా రక్షణ అందిస్తూనే సంపద పెంచుకోవడానికి అవకాశం కలుగుతుంది. యులిప్ లో పెట్టే పెట్టుబడిని ప్రీమియం అంటారు. దీనిలో కొంత మొత్తాన్ని బీమా కవరేజీకి, మిగిలిన దాన్ని మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెడతారు. యులిప్ పెన్షన్ ప్లాన్ మీకు అనేక రకాల ప్రయోజనం కలిగిస్తుంది. డబ్బులను ఎక్కడ పెట్టుబడి పెట్టాలో ఎంపిక చేసుకునే అవకాశం కలుగుతుంది. మీ రిస్క్ ప్రొఫైల్, రిస్క్ అపెటిట్ ఆధారంగా ఈక్విటీ ఫండ్స్, డెట్ ఫండ్స్, లేదా ఈ రెండింటి కలయికలో మీ ప్రీమియాన్ని పెట్టుబడిగా పెట్టవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే మీ ప్రీమియంలో వందశాతం వరకూ ఈక్విటీలో పెట్టుబడి పెట్టుకునే వీలుంటుంది. యలిప్ పెన్షన్ ప్లాన్ ద్వారా ఒకే ప్లాన్ లో అన్ని దశల్లోనూ సరైన బ్యాలెన్స్ చేయడానికి ఫండ్స్ మధ్య మారే వెసులుబాటు ఉంటుంది. స్థిర పోర్ట్ ఫోలియోకు కట్టుబడి ఉండకుండా మీరు నచ్చిన ఫండ్లకు మారిపోవచ్చు. రాబడి పెంచుకునే లక్ష్యంలో భాగంగా మార్కెట్ పరిస్థితులను బట్టి ఫండ్ల ను మార్చుకుంటూ వెళ్లే అవకాశం ఉంటుంది. యులిప్ పెన్షన్ ప్లాన్ లో ఐదేళ్ల పెట్టుబడిని పూర్తి చేసిన తర్వాత, డబ్బులు అవసరమైతే పాక్షిక ఉపసంహరణలు చేసుకోవచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత కార్పస్ లో 60 శాతాన్ని పన్నురహితంగా ఉపసంహరించుకునే అవకాశం కలుగుతుంది. మిగిలిన 40 శాతం యాన్యుటీలో పెట్టుబడి గా జమచేస్తారు. తద్వారా ఉద్యోగ విరమణ తర్వాత మీకు నిరంతరం ఆదాయం వచ్చే అవకాశం కలుగుతుంది.

## ఈ సింపుల్ చిట్కాతో లక్ష్మీ కటాక్షమే స్టాక్ మార్కెట్‌లో అనుసరించాల్సిన వ్యూహమిదే




దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి పూజ అత్యంత ప్రధానమైంది. ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పూజ నిర్వహించాలి. అప్పుడే లక్ష్మీదేవి కటాక్షం కలిగి సిరి సంపదలు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయి. అలాగే స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. పూజ చేసేటప్పుడు వివిధ వస్తువులు ఎలా ఉపయోగపడతాయో, స్టాక్ మార్కెట్ లో రాబడి పెరగడానికి మీ పెట్టుబడి పోర్ట్ పోలియో కీలకంగా ఉంటుంది. స్టాక్ మార్కెట్ లో మీ పెట్టుబడి పోర్ట్ పోలియో సక్రమంగా ఉన్నప్పుడే దీర్ఘకాలంలో రాబడి బాగా పెరుగుతుంది. ఒక వ్యక్తి లేదా సంస్థకు ఉన్న పెట్టుబడుల సమాహారాన్నే పోర్ట్ పోలియో అంటారు. దీనిలో స్టాక్ లు, బాండ్లు, నగదు, రియల్ ఎస్టేట్ తదితర విభిన్న ఆస్తులు ఉంటాయి. ఒకే దానిపై ఇన్వెస్ట్ చేయకుండా అన్నింటిపై సమానంగా ఉండేలా చూసుకోవాలి. ఒక దానిలో నష్టమొచ్చినా, మరో దానిలో లాభపడే అవకాశం ఉంది. కాబట్టి పెట్టుబడి పోర్ట్ పోలియో అనేది ప్రతి పెట్టుబడిదారుడికీ అది కీలకం. పూజ చేసేటప్పుడు వివిధ వస్తువులు ఎలా ఉపయోగపడతాయో, సంపదను పెంచడానికి మీ పోర్ట్ పోలియోలోని విభిన్న ఎంపికలు అవసరమవుతాయి.

**ఈక్విటీ**

పూజ చేసేటప్పుడు దీపం అత్యంత కీలకం. చీకటిని పారద్రోలడానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రకాశవంతమైన వెలుగును అందిస్తుంది. అలాగే సంపదను పెంచేందుకు అవసరమైన వాటిలో ఈక్విటీ పెట్టుబడులు దీపంలా ఉపయోగతాయి. గదికి వెలుగును అందించే దీపంలా.. మీ సంపద పెరిగేందుకు మార్గం చూపుతాయి.. ఈక్విటీలు ఎల్లప్పుడూ సానుకూల రాబడిని అందిస్తాయి.

**బాండ్లు**

పూజ చేసేందుకు అత్యంత అవసరమైనవి పువ్వులు. వీటిని అలంకరించడం వల్ల విగ్రహానికి ఎంతో అందం వస్తుంది. మనసుకు ఉత్సహం కలిగించడంతో పాటు సువాసనలు వెదజల్లుతాయి. ఇదే మాదిరిగా మీ పోర్టు పోలియోలో బాండ్లు, డిబెంచర్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు ఉపయోగపడతాయి. మీ సంపద పెరిగేందుకు ఎంతో దోహదపడతాయి. లక్ష్మీపూజలో పువ్వుల మాదిరిగా మీ పెట్టుబడులకు అందాన్ని, రాబడిని అందజేస్తాయి.

**బంగారం**

పూజలో మరో అత్యంత ముఖ్యమైన వస్తువు తిలకం. దీన్ని చాలా శుభప్రదంగా భావిస్తారు. పూజ సమయంలో అందరూ తమ నుదుటపై తిలకం ధరిస్తారు. ఇలా చేయడం వల్ల మీ పూజకు పరిపూర్ణత కలుగుతుంది. ఇదే మాదిరిగా మీ సంపదకు బంగారంపై పెట్టుబడి రక్షణగా ఉంటుంది. అత్యంత నమ్మకమైన పెట్టుబడి మార్గంగా బంగారాన్ని పేర్కొంటారు. కాబట్టి మీ పోర్ట్ పోలియోలో బంగారంపై పెట్టుబడులు తప్పనిసరిగా ఉండాలి.

**ట్రెజరీ బిల్లులు**

పూజా సమయంలో నాణేలు గానీ డబ్బును గానీ లక్ష్మీదేవి చిత్రపటం వద్ద ఉంచుతారు. పూజ చేసే సమయంలో ఇది చాలా అవసరం. తద్వారా సంపద పెరుగుతుందని భావిస్తారు. అలాగే మీ పెట్టుబడి పోర్ట్ పోలియోలో ట్రెప్స్ (ట్రెజరీ బిల్లుల తిరిగి కొనుగోలు ఒప్పందాలు) చాలా అవసరం. పూజ సమయంలో సమర్పించే నాణేల మాదిరిగా మీ పోర్ట్ పోలియో కు సంపూర్ణతను అందిస్తాయి.

# భారత్‌లో బంగారం కొనుగోళ్లు ఎందుకు పెరిగాయి చైనాను అధిగమించిన ఇండియా



కేవలం మూడు నెలల్లో జూలై నుండి సెప్టెంబర్ 2024 వరకు భారతీయులు 248.3 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ కాలంలో చైనాలో ప్రజలు కొనుగోలు చేసిన 165 టన్నుల కంటే 51 శాతం ఎక్కువ. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా డేటా ప్రకారం.. భారతీయులు ఎక్కువగా బంగారాన్ని నాణేలు, బార్ల రూపంలో కొనుగోలు చేస్తారు. అలాగే, జూలై-సెప్టెంబర్‌లో ఏడాది ప్రాతిపదికన ఎల్లో మెటల్ లోహానికి భారతదేశం డిమాండ్ 18 శాతం పెరిగింది.

**భారతీయుల బంగారం కొనుగోళ్లు ఎందుకు పెరిగాయి?**

ఎల్లో మెటల్ దిగుమతిని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడం వల్ల బంగారం డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణం. జూలై 23న కేంద్ర బడ్జెట్ 2024-25 ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగం సందర్భంగా దీనికి సంబంధించిన ప్రకటన చేశారు.

**పెళ్లి, పండుగ డిమాండ్**

ధన్‌తేరాస్, వివాహ డిమాండ్ కారణంగా భారతదేశం బంగారం డిమాండ్ %ు%4లో పదిలంగా ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రాంతీయ %జజుూ% సచిన్ జైన్ ఉటంకిస్తూ ఎకనామిక్ టైమ్స్ ఒక నివేదిక పేర్కొంది. సుంకం తగ్గింపు ప్రభావంతో బంగారం ధరలో నిరంతర పెరుగుదల ఉన్నప్పటికీ, పెట్టుబడిదారులు తమ హోల్డింగ్‌లకు జోడించే అవకాశాలుగా ధరల మార్పు చేర్పుల కోసం వేచి ఉండే అవకాశం చూడవచ్చని అన్నారు. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో భారతీయ వినియోగదారులు 77 టన్నుల బంగారు నాణేలు, కడ్డీలను కొనుగోలు చేశారు. చైనీయులు 62 టన్నులు కొనుగోలు చేశారు.

**జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో..**

భారతదేశం బార్, కాయిన్ డిమాండ్ 2012 నుండి జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో అత్యధిక స్థాయికి చేరుకుంది. జూలై సుంకం నేతృత్వంలోని ధరల మార్పు చేర్పులు పెట్టుబడిదారుల ఆశావాదం, బుల్లిష్ ధర అంచనాలను వేగవంతం చేసింది. ఇది చాలా మంది పెట్టుబడిదారులను మార్కెట్లోకి ప్రవేశించడానికి అనుమతించిందని జైన్ పేర్కొన్నారని %జు% నివేదిక తెలిపింది. జులై చివరి నాటికి వినియోగదారుల డిమాండ్ ఊపందుకుంది. అలాగే సెప్టెంబర్ మధ్యకాలం వరకు బలంగా ఉందని జైన్ తెలిపారు. పెట్టుబడి డిమాండ్‌లో 41 శాతం పెరుగుదల ఉందన్నారు.

**పెరిగిన డిమాండ్**

జూలై-సెప్టెంబర్ 2024లో భారతదేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ గత సంవత్సరంతో పోలిస్తే 10 శాతం పెరిగి 171.6 టన్నులకు చేరుకుంది. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. అయితే పసుపు లోహం సగటు ధర 10 గ్రాములకు రూ. 66,614గా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో 10 గ్రాములకు రూ. 51,259.80గా ఉంది. బంగారానికి బలమైన డిమాండ్ అంచనా 2024 అధ్యక్ష ఎన్నికలు, పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అస్థిర ఈక్విటీ మార్కెట్ నేపథ్యంలో బంగారం బుల్ రన్‌లో ఉంది. అయితే సంవత్సరం పూర్తిగా చూస్తే బంగారం డిమాండ్ 700-750 టన్నుల శ్రేణిలో ఉంటుందని భావిస్తున్నామని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రాంతీయ సచిన్ జైన్ అభిప్రాయపడ్డారు. గత ఎనిమిది త్రైమాసికాల్లో మొత్తం బంగారం డిమాండ్‌లో చైనాను భారత్ రెండుసార్లు అధిగమించింది. ఇది 2022, 2023 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికాల్లో ఉంది ఈ మార్పు ఉందని నివేదికలు చెబుతున్నాయి.

# గూగుల్‌కు సవాల్ కొత్త సెర్చింజన్ చాట్‌జీపీటీ






ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా, జాతీయంగా మనకు తెలియని విషయాల గురించి తెలుసుకోవాలంటే సెర్చింజన్ 'గూగుల్' శరణ్యం.. 'గూగులమ్మ'.. 'గూగుల్ తల్లి'ని అడిగేస్తే ఏ విషయమైనా తెలుస్తుందని చెబుతుంటారు. దశాబ్దాల తరబడి ఇంటర్నెట్ రంగంలో 'సెర్చింజన్'గా ఆధిపత్యం ప్రదర్శిస్తున్న గ్లోబల్ టెక్ దిగ్గజం 'గూగుల్'కు గట్టి పోటీ ఎదురవుతోంది. అదీ ఒక స్టార్టప్ సంస్థ నుంచి పోటీ వస్తోంది. ఇప్పుడు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చాట్ బోట్ కీలకంగా మారింది. మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వెన్ను దన్నుతో ఏఐ బేస్డ్ చాట్‌జీపీటీ ని ఓపెన్ ఏఐ అనే స్టార్టప్ సంస్థ రెండేండ్ల క్రితం వెలుగులోకి తీసుకొచ్చింది. వచ్చీ రావడంతోనే సంచలనాలు క్రియేట్ చేసింది ఓపెన్ ఏఐ.. చాట్‌జీపీటీ. ప్రతి అంశంపైనా అథంటిక్ సమాచారాన్ని అందిస్తూ గూగుల్‌కు పోటీగా నిలిచింది. తాజాగా గూగుల్‌తో పోటాపోటీ సమాచారం నెటిజన్లకు అందించేందుకు సెర్చింజన్ సామర్థ్యంతో కూడిన ఏఐ చాట్‌బోట్‌ను ఆవిష్కరిస్తోంది చాట్‌జీపీటీ జనరేటివ్. సంబంధిత వెబ్ సోర్సెస్ కూడిన లింకులతో శరవేగంగా, సమయానుకూల సమాధానాలు ఇచ్చేలా ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీ జనరేటివ్‌ను అప్ గ్రేడ్ చేస్తున్నది. ఇంతకు ముందు అందుబాటులో ఉన్న సంప్రదాయ సెర్చింజన్ నుంచే వెబ్ సోర్సెస్ ఉపయోగించుకోనున్నది ఓపెన్ ఏఐ. చాట్‌జీపీటీ హోమ్ పేజ్ యూజర్లకు అవసరమైన టాపిక్స్ మీద నేరుగా ట్యాబ్ ఆప్షన్లు అందిస్తుంది. వాతావరణ పరిస్థితులు, వివిధ స్టాక్స్ ధరలు, స్పోర్ట్స్ స్కోర్లు, బ్రేకింగ్ న్యూస్ తదితర విషయాలపై ట్యాబ్స్ ఉంటాయని ఓపెన్ ఏఐ తెలిపింది. చాట్‌జీపీటీతో అవసరమైన సమాచారం కోసం ఓపెన్ ఏఐతో ఫ్రాన్స్ లీ మొండె, జర్మనీ యాక్సెల్ స్ప్రింగర్, బ్రిటన్ ఫైనాన్సియల్ టైమ్స్ తదితర సంస్థలు కంటెంట్ డీల్ పై సంతకాలు చేశాయి. చాట్‌జీపీటీ.కామ్ వెబ్ సైట్ తోపాటు మొబైల్ యాప్ లోనూ ఈ ఫెసిలిటీ లభిస్తుందని ఓపెన్ ఏఐ వెల్లడించింది. చాట్‌జీపీటీ ప్లస్, చాట్‌జీపీటీ టీమ్ యూజర్లు, సెర్చ్ జీపీటీ వెయిట్ లిస్ట్ యూజర్లకు ఈ సౌకర్యం తక్షణం అందుబాటులోకి తెస్తున్నమని పేర్కొంది. కొన్ని వారాల్లో ఎంటర్ ప్రైజెస్, ఎడ్యుకేషనల్ యూజర్లకు అందుబాటులోకి వస్తున్న ఈ సౌకర్యం.. చాట్‌జీపీటీని ఫ్రీగా వాడుకునే యూజర్లకు చేరువ చేయడానికి కొన్ని నెలల టైం పడుతుందని ఓపెన్ ఏఐ వివరించింది.

# ఐపీఓకు ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ఎప్పుడో తెలుసా




దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం కొంత సానుకూల ధోరణి నెలకొనడంతో స్టార్టప్‌లు మొదలు ఫిన్ టెక్ కంపెనీలు, ఆటోమొబైల్ తదితర కంపెనీలు ఐపీఓ ద్వారా లిస్టింగ్ అవుతున్నాయి. ఇటీవల దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా కూడా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. తాజాగా ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ 'స్విగ్గీ సైతం ఐపీఓకు సిద్ధమైంది. ఈ ఐపీఓ ద్వారా రూ.11,300 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. నవంబర్ మొదటి వారంలో ఐపీఓ ప్రారంభం అవుతుందని తెలుస్తోంది. ఎల్ఐసీ, హ్యుండాయ్ తర్వాత స్విగ్గీదే అతిపెద్ద ఐపీఓ కానున్నది. నవంబర్ ఆరో తేదీన మొదలై ఎనిమిదో తేదీన స్విగ్గీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుందని సమాచారం. దీనికి సంబంధించి స్విగ్గీ ఖచ్చితమైన తేదీలు ఈ వారంలోనే వెల్లడించనున్నది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.6,800 కోట్లు, తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా రూ.4,500 కోట్ల నిధులు సేకరించడం స్విగ్గీ లక్ష్యంగా కనిపిస్తున్నది. మొత్తం 11.2 బిలియన్ డాలర్ల నిధులు సేకరించడమే లక్ష్యంగా స్విగ్గీ ఐపీఓ ఉండనున్నది. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నేపథ్యంలో స్విగ్గీ తన ఐపీఓ ఇన్షియల్ టార్గెట్ 15 బిలియన్ డాలర్ల లక్ష్యంలో 25 శాతానికి కుదించుకున్నట్లు ఆ సంస్థ వర్గాలు చెబుతున్నాయి. 2022లో యూఎస్ అసెట్ మేనేజర్ ఇన్వెస్కో 700 మిలియన్ల డాలర్ల నిధుల సేకరణతో స్విగ్గీ కంపెనీ మార్కెట్ విలువ (ప్రైవేట్) 10.7 బిలియన్ డాలర్లు. మార్క్యూ ఫండ్స్ బ్లాక్ రాక్, కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (సీపీపీఐబీ) వంటి సంస్థలు ఐపీవో ద్వారా స్విగ్గీలో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ రంగంలో మరో సంస్థ జొమాటోతో స్విగ్గీ పోటీ పడుతున్నది. ఆన్ లైన్ ఫుడ్ డెలివరీతోపాటు కస్టమర్లకు కేవలం 10 నిమిషాల్లో గ్రాసరీ వస్తువుల సరఫరాకు 'క్విక్ కామర్స్' రంగంలో అడుగు పెట్టాయి.

# 50-ఎంపీ రేర్ కెమెరాతో గ్లోబల్ మార్కెట్లలో పోకో సీ75 ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



షియోమీ అనుబంధ సంస్థ పోకో తన పోకో సీ75 ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించింది. గత ఆగస్టులో ఆవిష్కరించిన రెడ్‌మీ 14 సీ ఫోన్‌ను రీబ్రాండ్ చేసి పోకో సీ75 ఫోన్ ఆవిష్కరించారని తెలుస్తున్నది. పోకో సీ75 ఫోన్ మీడియాటెక్ హెలియో జీ8 అల్ట్రా చిప్ సెట్ తో పని చేస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ షియోమీ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.9,170 (109 డాలర్లు), 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.10,900 (129 డాలర్లు) పలుకుతుంది. పోకో సీ 75 ఫోన్ బ్లాక్, గోల్డ్, గ్రీన్ రంగుల్లో లభిస్తుంది. 6.88 అంగుళాల హెచ్డీం (720 1640 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, మీడియాటెక్ హెలియో జీ81 ఆల్ట్రా ప్రాసెసర్‌తో పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, అన్ స్పెసిఫైడ్ యాగ్జిలరీ లెన్స్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 4జీ ఎల్టీఈ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఎన్ఎఫ్సీ, 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్, యూఎస్బీ టైప్ %-% సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. అంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సెలరో మీటర్, ఈ-కంపాస్, వర్చువల్ ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి. 18వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com